కన్నీటి బిందువు

మా పొలం తిరిగి కట్టుబడి కివ్వడానికి మా వూరు వెళ్లాను.

మా వూళ్లో శేషయ్యతాతంటే నాకెంతో అపరిమితమైన యిష్టం. నేను ఎప్పుడెళ్లినా అక్కడున్న కొన్నేళ్ళు ఆయనతో గడిపేవాడిని. శేషయ్యతాత తన జీవితంలో అనుభవాలు ఎన్నో స్ఫురణకు తెచ్చుకుని అవన్నీ అభిమానంతో నాకు చెబుతూ ఉండేవాడు. ఆయన "పింఛనీ" పుచ్చుకున్న పోలీసు సబిన్‌స్పెక్టరు. వందలకొలది కథలు చెప్పేవాడు.

ఆ రోజున రామాలయం గుడిదగ్గర అందరం జేరాము. నన్ను పట్నం కబుర్లడిగారు కొంతమంది. ఇచ్చాపాటీ అన్నీ అయిపోయేటప్పటికి రాత్రి పదిగంటలయింది.

"శేషయ్యతాతా, నీ నోటితో కథ విని చాలకాలమయింది. ఒక కథ చెప్పూ" అని అడిగాడు.

"నాయనా, ఎంతోమందికి ఎన్నో అనుభవాలు చెప్పాను. పోలీసు ఉద్యోగి జీవితమంతా వింత విపరీత కథ. ఇదివరకెన్నడూ ఎవరికీ చెప్పలేదు ఈ కథ. చెప్పకూడదనుకున్నాను. ఇన్నాళ్లుగా నిన్నెరుగుండబట్టి, ఆప్యాయంగా అడుగుతున్నావు కాబట్టి చెప్పాలనిపిస్తోంది విను" అని మొదలుపెట్టాడు.

"నేను కొత్తగా పోలీసుపనిలో చేరిన రోజులవి. ట్రెయినింగు అయిపోయింది. ఒక రెండు నెలలు అటూయిటూ పంపి మన్యం బదిలీ చేశారు. నాకు మన్యం వెళ్లడం యిష్టంలేదు. అక్కడ విషజ్వరాలొస్తాయని, బోదకాళ్లొస్తాయని అక్కడికు వెళ్లడానికి భయపడ్డాను. కాని నాకు తప్పలేదు. అక్కడికి వెళ్లడమా ఉద్యోగం మానుకోడమో జరగాలి. అందుకని వెళ్లడానికి నిశ్చయించుకున్నాను.

ఒక నెలరోజులలో అక్కడి విషయాలన్నీ తెలుసుకున్నాను. అక్కడ కొన్ని దండున్నాయి. వాళ్లు ఆ కొండల్లో లోయల్లో ఎక్కడెక్కడో ఉంటారు. ఎవరికీ తెలియకుండా కొండప్రదేశం అవడంవల్ల వాళ్ల ఆచూకీ తీయడంగాని, పట్టుకోవడంగాని చాలా కష్టమయ్యేది.

మా స్టేషను ఇన్‌స్పెక్టరు రాజయ్యను ప్రభుత్వం చాలకాలంనుంచీ బదిలీ చెయ్యకుండా అక్కడే ఉంచేసింది. పదేళ్లలో ఇరవై యిద్దరు దండునాయకులను పట్టి మార్చాడు. రాజయ్య పేరు వినేసరికి దండ్లవాళ్లంతా గడగడ వణికిపోయేవాళ్లు. రాజయ్యమూలంగానే దండ్లు చెల్లాచెదరైపోయినవి. ఈ ధైర్యానికీ సాహసానికీ ప్రభుత్వం రాజయ్యను బహూకరించింది కూడా.

కాని ఒక దళం మాత్రం మిగిలిపోయింది. దాని నాయకుడు కొండడు. ఇరవై రెండేళ్లుంటేవి. దండుకొండడు మళ్లీ దండుఉద్యమాన్ని ఉధృతంగా లేవదీశాడు. కొండడు ఇతర దండునాయకుల వలెగాక ఘటికుడనిపించుకున్నాడు. కొండడు తానెక్కడుంటాడో తన కింద

వారికి కూడా తెలియకుండా సంచరిస్తుంటే వాడు

ఓరోజున హఠాత్తుగా మా జిల్లా సూప ర్నెంటు వుడ్‌దొర రిజర్వుతో వచ్చాడు రాజయ్యకు మా కందరకూ ఆశ్చర్యం కలిగించింది

"దండుకొండడు ఈ రాత్రికి హంస పూడిమీద దాడిజేస్తాడని మాకు తెలియ వచ్చింది అందుకని రిజర్వుతో వచ్చాను రిజర్వుతో సహా వెళ్లి ఈ రాత్రి కొండడిని అంతంచేయాలి" అని వుడ్‌దొర మాతో అన్నారు

"ఆవిధంగా వాళ్లను బంధించడానికి పది సంవత్సరాలు ప్రయత్నం చేసి మాకు ముందున్న వైట్‌దొరగారు విరమించు కున్నాడు మన మెంత సాయుధులమైనా దండువాళ్లు చెట్లలో పుట్లలో దాక్కొని బాణాలు వేస్తారు రాళ్లు రువ్వుతారు కొండడి దగ్గర తుపాకులు కూడా ఉన్న వి కనుక మనం కొండడిని ఒంటరిగా చూసి బంధించాలి ఈ సిబ్బందంతా అన వసరం" అని రాజయ్య సమాధానం చెప్పాడు

'అవును నువ్వు చెప్పిందే సరిగా ఉంది నువ్వు హతమార్చిన దండునాయకుల నంద రనూ అదేవిధంగా అంతం చేశావు ఎలా గయినా ఈరాత్రి అవకాశం జారవిడవ కుండా కొండడి అంతు తేల్చుకోవాలి' అన్నాడు వుడ్‌దొర

'ఈసారికి నన్ను క్షమించమని కోరు తున్నాను నేను ఇక్కడ ఎన్నాళ్లనుంచో పనిజేస్తున్నాను బదిలీజేయమని దరఖాస్తు పదేపదే పెట్టుకున్నా ప్రభుత్వం మన్నించ లేదు నేను వయస్సులో కూడా పెద్దవా ణ్ణవుతున్నాను ఇక ఎండా, కొండా అని తిరగలేను నన్ను క్షమించి మీరు ఇంకెవ ర్నయినా పంపించమని మనవి" అని రాజయ్య దీనంగా వేడుకున్నాడు

"నువ్విక్కడ లేకపోతే మనం మన్యం నుంచి పోలీసుస్టేషను ఎత్తెయ్యడం జరుగు తుంది నీకు తప్పదు రాజయ్యా"

"తమ రెలాగూ వచ్చారు గనుక తమరు కూడా దయచేయండి మిమ్మల్ని అనుస రిస్తాను దండుకొండడుగుపించగానే మీకు చూపిస్తాను తమరు ఖైదీగా పట్టుకున్నా సరే షూట్ చేసినా సరే" అన్నాడు రాజయ్య

"అలా వీల్లేదు నేను తిరిగి వెళ్లిపోవాలి ఒరూరు ఆఫీసుపని ఉంది నీకే బాధ్యత నప్పగించి వెళ్లిపోదామని వచ్చాను వీలయి నంతవరకు కొండడిని కాల్చకుండా చూడు సజీవిగా పట్టుకొంస్తే ప్రభుత్వం నీకు పెద్ద బహుమానం ఇస్తుంది" అని అన్నాడు వుడ్‌దొర.

"తప్పదంటే సరే" అని తలవూపాడు

'పైగా మన్యం ప్రాంతంలో ఉన్న ప్రజల కందరకు నీవు ఆశాజ్యోతివి నీ అండచూసుకొని బ్రతుకుతున్నారు. లేక పోతే ఏనాడో ఈ వూళ్లు వదలిపోయే వాళ్లు వాళ్లను ఈసారి కూడా ఆదరించే బాధ్యత నీదే ఇక నే వెడుతున్నాను' అని వుడ్‌దొర వెళ్లిపోయాడు

రాజయ్య ఆలోచించి ఆలోచించి నాతో అన్నాడు

'శేషయ్యా, నాకీబాధ తప్పేట్టులేదు ఈ దండువాళ్లతో తగవులాడడంతో నా బ్రతుకు సరిపోయింది'

"అయితే ఈ సాయంత్రం వెడతారా" అని అడిగాను

"నువ్వు, రంగయ్య కూడా వస్తున్నారు మీకు కూడా తరిఫీదు కావాలి కనుక మీ రిద్దరు సాయంత్రం మూడయ్యేసరికి బయలు దేరాలి" అన్నాడు రాజయ్య

ఇలాంటి అనుభవం మొదటిది గనుక నా ప్రాణం జంకింది వెళ్లడానికి యిష్టంలేక నేను రాకపోతే వీల్లేదా అని రాజయ్య నడిగితే తప్పదన్నాడు

ఆ రాత్రికి హంసపూడి బంగళాకు జేరాము హంసపూడి మునసబు అచ్చన్నకు కబురుచేశాడు రాజయ్య కొండడు దాడి చేస్తున్నాడట ఈ రాత్రికి నిజమేనా అని అచ్చన్న నడిగాడు రాజయ్య ఈవార్త ఊరంతా పాక్కిపోయింది నిద్రలు పోకుండా ప్రజలు జాగరణ చేస్తున్నారు సమయానికి దేవుడిలా మీ రొచ్చారు మీ రొచ్చారని ఊళ్ళో తెలిస్తే ఉప్పొంగి పోతారు వాళ్ళ ప్రాణాలు కుదుటబడ తాయి నే వెళ్లి ఈవార్త తెలియజేస్తాను" అని అచ్చన్న చెప్పాడు

"అచ్చన్నా, రంగయ్యను పంపిస్తాను ఊరిమొగలో కాయండి ఇక్కడనుంచి మేము జూస్తుంటాము" రంగయ్యా రైఫుల్ లోడ్ చేసే ఉంచుకో ఏమాత్రం నీ ప్రాణాని కపాయం కలిగినా పేల్చెయ్యి తెలిసిందా ఏమీ సందేహించకు" అని చెప్పి అచ్చన్నను కానిస్టేబిల్ రంగయ్యను, పంపాడు

రాత్రి రెండవఝామయింది మాకు బంగ ళాలోకి తుపాకి గుండ్లు పేల్చిన శబ్దము విని పించింది రాజయ్య ఆదుర్దాగా బయటి కెళ్లి చూశాడు తిరిగి లోపలికి వచ్చేశాడు ఇంకో అరగంటలో అచ్చన్న రంగయ్యను భుజాన్నెత్తుకు వచ్చాడు

"కొండడి తుపాకిగుండు ఈయన తొడ లోంచి దూసుకుపోయింది రక్తం వరదలై కారుతోంది ఎలాగో యిక్కడకు చేర్చ గలిగాను" అన్నాడు అచ్చన్న

రంగయ్యను మంచంమీద పడుకోబెట్టి తన ఫస్టెయిడ్‌బాక్సుతీసి, ఆ రక్తం అంతా కడిగి కట్టుకట్టాడు రంగయ్య బాధ చూస్తూంటే నే నెందుకు ఈఉద్యోగంలో చేరానా అని నన్ను నేను నిందించు కున్నాను కాని రాజయ్యమాత్రం చెదరక బెదరక చికిత్సచేశాడు రాజయ్య గుండె దిటవు చూసి నే నాశ్చర్యపోయాను

'శేషయ్యా' అని నన్ను పిలిచాడు

నాకు మూడిందని నేను బిక్కుబిక్కు మంటూన్నాను

"నీవు వెళ్లి కొండడిసంగతి తేల్చు కోవాలి" అన్నాడు రాజయ్య

"నాకా ధైర్యం లేదు రంగయ్య స్థితి చూసిం తరువాత నా గుండె మరీ దిగజారి పోయింది నేను ఉద్యోగమయినా మా నే స్తాను కాని నేను మాత్రం అక్కడకు వెళ్లను" అని చెప్పాను

రాజయ్యకు విపరీతమయిన కోపం వచ్చింది కళ్ళు ఎర్రబడ్డాయి కరోక్కట కుడిలా శాసించాడు నన్ను వెళ్ళక తప్ప దని కర్తవ్యనిర్వహణలో వెనుకాడి నందుకు జెయిలుకు వెళ్లాల్సొస్తుంది ఆ సంగతి మరచిపోబాకు అని బెదిరించాడు

ఆ సమయంలో రాజయ్యఆకారం చూసి భయపడిపోయాను వణికిపోతూ నే అచ్చన్నతో బయలుదేరాను ఆ పూటతో నాకు రోజులు నిండినయ్యనుకున్నాను

హంసపూడి మొగలో తుపాకి సిద్ధంగా పెట్టుకుని కొండడి రాకకై ఎదురు చూస్తు న్నాను

ఆ సమయంలో కొండడు వచ్చినా నేను చెయగలిగిందేమీ లేదు తుపాకి కొండడి కిచ్చి దణ్ణంపెట్టడం తప్ప అచ్చన్న ఒక చెట్టు వనక దాక్కున్నాడు

బెదురుతూ నే చూస్తూ ఉన్నాను ఇంతలో అడుగుల చప్పుడు వినపడ్డది నా

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది మేహము, నిర్కాక, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ పి సి ఏ &కంపెని "ఆయుర్వేదసమాజం" పెరిదేపి-నెల్లూరు జిల్లా

శరీరం కొయ్యబారిపోయింది ప్రాణం ఉన్నా చచ్చినవాడితో సమానమే అయిపోయాను రంగయ్య గుర్తుకొచ్చాడు ఆలోచనలో ఉండగానే నా ఎడమభుజం మీదనుంచి తుపాకి గుండు దూసుకుపోయింది దెబ్బకంటే ముందు భయంతో క్రిందబడిపోయాను

నేను పడడం ఆలస్యంగా తుపాకీగుళ్లు ఎదురు బదురుగా పేలాయి 'అమ్మో', అన్న పెద్దకేక వినబడింది ఇది స్పృహ తప్పిపోయే లోపుగా జరిగింది

నన్ను అచ్చన్న బంగళాకి చేర్చాడట భుజంకడిగి కట్టుకట్టి పడుకోబెట్టాడట

తెల్లవారుతోంది రంగయ్య బాధతో మూలుగుతున్నాడు నాకు మెలకువ వచ్చింది అచ్చన్న మా ప్రక్కనే కూర్చుని ఉన్నాడు

ఇంతలో మాకు ఆ దగ్గరలోనే కర్రలు కొగుతున్న శబ్దం వినిపించింది

'ఏమిటి అచ్చన్నా' అని అడిగాను

'శవదహనానికి ఎవరో ఏర్పాట్లు చేస్తున్నారు' అన్నాడు అచ్చన్న

'అరే పాపం!'

"మాద్దురుగాని రండి" అని మెల్లిగా బయటకు తీసికెళ్లాడు బంగళాముందు నిలచి చూస్తున్నాము

ఒక వ్యక్తి శవాన్ని మోసుకొచ్చి చితిమీదపెట్ట నిప్పంటిస్తున్నాడు

దగ్గరకు వెడదాం పదమని నేను, అచ్చన్న అక్కడకు వెళ్లాము

మేం చేరేటప్పటికి కణకణ మంటూ జగజ్జ్యోతిలా వెలుగుతోంది ఆ ఎర్రటి వెలుతురులో చితివద్ద నిల్చున్న వ్యక్తి ముఖం మీద ఒక కన్నీటి బిందువు భారంగా రాలింది

పరీక్షగా చూశాను ఎవరా అని మా యిన్‌స్పెక్టరు రాజయ్యే అచ్చన్నను ఏమిటిదని అడగాను

"కొండడు రాజయ్య కొడుకు రాజయ్యకు తన స్వంతకొడుకుని తన చేతులారా చంపడం యిష్టంలేకపోయింది కాని తప్పలేదు" అని అచ్చన్న చెప్పాడు.

దహనం పూర్తయింది

రాజయ్య మమ్మల్ని చూశాడు

'ఇక్కడి కెందు కొచ్చారు పదండి' అని భండశాసనుడిలా గర్జించాడు

అచ్చన్న బండికట్టించి ఈ క్షతగాత్రుల్నిద్దర్నీ పట్నం చేర్చాడు" అని శేషయ్య తాత కథ ముగిస్తూ తనుకూడా ఒక అశ్రు బిందువు రాల్చాడు

ఒక పావుగంటసేపు ఆ స్మృతిలో యిద్దరం మాట్లాడలేకపోయాము ★

కథానిక:

మాలపల్లి

శ్రీ ద్రోగిపర్తి వెంకటరమణ

"తాతయ్యోయ్! కొంప లంటుకున్నై, లచ్చన్నమావ పాకలంటుకుని మంటలేచినయ్ తాతయ్యోయ్" అంటూ కళ్లు నులుముకుంటూ, అప్పి గుడిసెలో కెగిరిపడ్డది

కుక్కిమంచంమీద ఉబ్బసరోగంతో తబ్బిబ్బులైపోతున్న ముసలిఘటం లేనిశక్తి తెచ్చుకొని లేవబొయ్యేడు

"తాతోయ్! ముందు లెగు" ముసలాడు లేవలేకపోయాడు అప్పి కంగారుపడి, "ఎవరన్నా లాక్కొస్తా" అంటూ బయటికి చొకళించింది

మాలపల్లి మాలపల్లంతా భీమానలజ్వాలా కీలల్లో చిటపట లాడిపోతున్నది మోతుబరి లచ్చన్నమావ ఇంట్లో అగ్నిదేవుడు గుప్పుమని లేచి, వరసగా ఉన్న తాటాకు పాకలమీద నిరంకుశాధికారాన్ని చెలాయిస్తున్నాడు

మాలపల్లి మాలపల్లంతా మంట లార్పడంలో నిమగ్నులైయున్నారు అయితే నీళ్లుకూడా కరువేగా! మాలపల్లిలో

ఎవరూ అప్పిమాట లాలకించిన పాపాన పోలేదు అగ్నిదేవుడుకూడా ధనికపక్షపాతమే వహించాడు ఊళ్లో ఎంత ఉన్నతమైన భవంతుల్లేవు? ఆరని ఆకలి ఆ భవనాలమీద తీర్చుకోరాదూ, పక్షపాతం డన్నానికే మొగంవాచిన, పేదలమీద పడి, భస్మం చేయకపోతేను?

అప్పి కెవ్వుమని కేకపెట్టి సోలిపోయింది ముసలితాత పూరిపాకకు నిప్పంటుకుని, కాలి, కాలి, బూడిదరాసైపోయింది. ఆ ముసలిఘటంఎముకలు మచ్చుకైనా భూడిదలో కన్పించవు!

'కేసైనా సచ్చేవోడే అడికి మళ్లీ పుల్లా, పిడకా ఎక్కడ తెత్తాం పనిలో పని' అన్నారు కొంతె కోణంగులు

అప్పిముఖమంతా ఎఱ్ఱబడిపోయింది తన కింకెవరూ నా అనేవాళ్లే లేరేం! చిన్నపుడే తల్లీ తండ్రీ చచ్చారు తన తాతే తనని పెంచి పెద్దదాన్ని చేసేడు ఇప్పుడతనూ బూడిదైపోయేడు

ఇప్పుడు ఇక చచ్చినా మాలపల్లిలో ఉండకూడ దనుకుంది ఏది దారి? ఎక్కడికెళ్లాలి? బంధువు లెవరున్నారు??

ప్రక్క పేస్టారులో చిన్నమావయ్యున్నాడు కదూ!

తన చిన్నప్పుడు చిట్టిమామ యిచ్చాడు తన తాత, దగ్గుతూ, 'ఇదిగోరా! చిన్నది నే సత్తే దీనికి దిక్కు దివాణం లేద్రోయ్! నువ్వే సూడాలి' అన్నాడు

అప్పుడు తనకు పన్నెండేళ్లుంటాయి తరువాత మళ్లీ అక్కడికెప్పుడూ రాలేదు అప్పుడప్పుడు తాతయ్య 'సిట్టమావయ్య కబురే తెలవదే! రంగ మెల్లినోడంట! యుద్ధం అయిపోనాక వత్తాడంటమో నే' అంటూండేవాడు అప్పికి యుద్ధమంటే ఏమిటోకూడా తెలీదు, ఫిరంగులు, తుపాకు లేసి, ఒకళ్లనొకళ్లు కాల్చి చంపుకుంటారని

పెద్ద బరువు మీదపడ్డట్టు జణకిపోయి నిట్టూర్పు విడిచింది కర్తవ్యం బోధపడక ఆలోచిస్తోంది ఇంకా ఆలోచిస్తోంది 'ఉంటే ఉంటాడు! పెట్టూ రెళ్లాలి' అంటూ బయలుదేరింది

మధ్యాహ్నం మాలపల్లి కంతటికీ విద్యార్థులంతా కలిసి చందాలు వసూలుచేసి అన్నదానం చేసేరు అక్కడే నాల్గు మెతుకులు గొంతులో దింపుకొని పెద్దూరు బయల్దేరింది ఆమెకు కడుపునిండా ఆలోచనలే, మెదడునిండా మెదిలే భావాలే! గుండెనిండా యోచనలే! ఊళ్లో కొచ్చింది

నలుగురు యువతులు సీతాకోకచిలుకల్లాగ, శృంగారించుకొని, యౌవనరేఖల్ని ఒలుకబోసుకుంటూ పోతున్నారు అప్పి వాళ్లవైపు వింతగా చూచింది

తన వంటిమీద ఏమున్నై! మట్టిఒట్టి మాసిపోయి, ఆమె అనాఘ్రాతమైన యౌవనమాధుర్యాన్ని కప్పనేలేని పొడుగుడ్డపీలికలు!